బాధితుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

భూత్పూర్, నవంబర్ 29 : మండలంలోని తాటికొండకు చెందిన శ్రీనివాస్‌గౌడ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. బాధితుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆల వెంట మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

బాధితుడిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

సాగు సంబురంగా మారింది

- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

రైతు పండుగ సభలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

భూత్పూర్, నవంబర్ 29 : దేశ చరిత్రలోనే వరిధాన్యం తెలంగాణ అధికంగా పండిందని, పాలమూరులో సాగు సంబురంగా మారిందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని అమిస్తాపూర్ గ్రామ శివారులో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన రైతు పండుగ కార్యక్రమానికి మంత్రులు ఉత్తమ్, తుమ్మల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, వంశీకృష్ణ, మేఘారెడ్డి, శ్రీహరి, వీర్లపల్లి శంకర్, పర్ణికారెడ్డి, రాజేశ్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంతగా ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వరి పంటలను రైతులు మార్చి నెల ప్రారంభం కాకముందే కోసేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. 67.07లక్షల ఎకరాలల్లో 150లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయని అన్నారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ పాలమూరు జిల్లాకు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు జీవనాడి అన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. దేవరకద్రకు ఆయిల్ పాం కంపెనీని మంజూరు చేస్తామన్నారు. కాగా, సమావేశ హాలులో సిబ్బంది రైతులు, అధికారులకు వాటర్ బాటిళ్లు, స్నాక్స్ ఇస్తుండగా అధికారులు ఓవర్ యాక్షన్ చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు.

రైతులే లేని స్టాల్

బోసిపోయిన స్టాల్స్

భూత్పూర్, నవంబర్ 29 : పట్టణ పరిధిలోని అమిస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన రైతు పండుగ సభలో రైతులు లేక స్టాల్స్ వెలవెలబోయాయి. శుక్రవారం మధ్యాహ్న సమయంలో రైతులు ఎవరూ లేకపోవడంతో స్టాల్ నిర్వాహకులు సైతం బయటకు వెళ్లిపోయారు. ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి భారీగా స్టాళ్లను ఏర్పాటు చేసినా రైతులెవరూ రాకపోవడం కొసమెరుపు.

ప్రాజెక్టులకు ప్రాధాన్యత..

మహబూబ్‌నగర్, నవంబర్ 29 : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా అధికారుల సమీకృత కార్యాలయంలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, రాష్ట్రస్థాయి నీటిపారుదుల శాఖ అధికారులతో సమీక్షించారు.

రైతుపండుగ విజయవంతం చేయాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, నవంబర్ 29 : మహబూబ్‌నగర్‌లో శనివారం జరిగే రైతు పండుగ సంబురాల్లో జిల్లా రైతులు భాగస్వాములై విజయవంతం చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో రైతు పండుగ సభకు జిల్లా రైతులను తీసుకెళ్లేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాకు చెందిన రైతులు, మహిళా సంఘాల సభ్యులను తీసుకువెళ్ళేందుకు 95 బస్సులను ఏర్పాటు చేశామన్నారు. సమీక్షలో అదనపుకలెక్టర్ బెన్‌షాలం, ఏడీఏ జాన్‌సుధాకర్, సివిల్‌సప్లై మేనేజర్ దేవదాస్ పాల్గొన్నారు.

బొటానికల్ గార్డెన్‌ను సందర్శించిన ట్రైనీ ఐపీఎస్ అధికారులు

మొక్క నాటి నీళ్లు పోస్తున్న ట్రైనీ ఐఏఎస్‌లు

జడ్చర్ల, నవంబర్ 29 : జడ్చర్లలోని డాక్టర్ బీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో గల తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ను 5మంది ట్రైనీ ఐఏఎస్ అధికారులు పరూల్‌సింగ్, ఆదిత్యరాజ్, యశ్ సుమేర్‌కుమార్ కాలే, హరిప్రశాంత్, మాన్షీరాజీవ్ గోఖలే సందర్శించారు. కళాశాలకు వచ్చిన వారిని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నర్మద పూలబొకేతో స్వాగతం పలికారు. సమన్వయకర్త సదాశివయ్య ఔషధ మొక్కలు, అంతరించి పోతున్న అరుదైన మొక్కలను చూపించారు. అదేవిధంగా గార్డెన్‌కు అనుసంధానంగా ఉన్న జీవవైవిధ్య పరిశోధనా విద్యాకేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ఉన్న పాములను చూశారు. అనంతరం గార్డెన్‌లో మొక్కలను నాటారు.

డంపింగ్ యార్డును మార్చాలి

డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న నాయకులు

భూత్పూర్, నవంబర్ 29 : పట్టణంలోని 2వ వార్డు ఉన్న డంపింగ్ యార్డును ఇతర ప్రాంతానికి తరలించాలని గిరిజన సంఘం నాయకులు, బీఆర్ఎస్ నేత సరోజ్‌రెడ్డి అధికారులను కోరారు. శుక్రవారం డంపింగ్‌యార్డును పరిశీలించారు. డంపింగ్‌యార్డు వల్ల వాల్యాతండా, భగవాన్ తండా ప్రజలతోపాటు చుట్టుపక్కల పొలాల రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE
★LUXURIOUS INDEPENDENT HOUSE FOR SALE AT YENUGONDA, G+1. 150 Sq.Yrds., Prime location, secure neighborhood, all the essential amenities located nearby. Price : 1 crore, **Contact: 9966698792, 9505506523.**
NT- MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

తెలంగాణ తల్లి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల


అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల

తరలిన గులాబీ దళం

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 29 : జిల్లా కేంద్రంలో చేపట్టిన దీక్షా దివస్ కార్యక్రమానికి అడ్డాకుల మండల కేంద్రంతోపాటు కాటవరం, తిమ్మాయిపల్లి, తిమ్మాయిపల్లి తండా, రాంచంద్రాపూర్, శాఖాపూర్, కందూరు, రాచాల, పొన్నకల్, గుడిబండ తదితర గ్రామాల నుంచి బీఆఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. అదేవిధంగా మూసాపేట మండల కేంద్రంతో పాటు, కొమిరెడ్డిపల్లి, నిజాలాపూర్, జానంపేట, వేముల, నందిపేట, దాసరిపల్లి, అచాయపల్లి, పొల్కంపల్లి, చక్రాపూర్, తిమ్మాపూర్ తదితర గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన దీక్షా దివస్‌కు హాజరైన బీఆర్ఎస్ నాయకులు

దేవరకద్ర నుంచి..

దేవరకద్ర, నవంబర్ 29 : జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న దీక్షా దివస్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.

మిడ్జిల్ నుంచి..

మిడ్జిల్, నవంబర్ 29 : దీక్షా దివస్ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం అధిక సంఖ్యలో తరలివెళ్లినట్లు పార్టీ మండలాధ్యక్షుడు పాండు తెలిపారు. తరలివెళ్లిన వారిలో నాయకులు సుధాబాల్‌రెడ్డి, శ్రీనివాసులుగుప్త, సుదర్శన్, జంగిరెడ్డి, బాలు, బిక్షపతి, భాస్కర్, భీమరాజు, బంగారు, నర్సింహా, శ్రీనివాసులు, సుకుమార్ తదితరులు ఉన్నారు.

నారాయణపేటలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నేతలు

నవాబ్‌పేట నుంచి..

నవాబ్‌పేట, నవంబర్ 29 : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో నాయకులు నర్సింహులు, రవీందర్‌రెడ్డి, చెన్నయ్య, లక్ష్మయ్య, ప్రతాప్, శీనయ్య, సంతోష్‌రెడ్డి, చందర్ నాయక్, అబ్దుల్లా, యాదయ్య, గో పాల్‌గౌడ్, నవనీతరావ్, కృష్ణ గౌడ్, నర్సింహులు తదితరులు ఉన్నారు.

దీక్షాదివస్‌కు తరలిన నాయకులు..

ధన్వాడ, నవంబర్ 29 : జిల్లాకేంద్రంలో దీక్షాదివస్ కార్యక్రమానికి బీఆర్ఎస్ నేతలు జిల్లా కేంద్రానికి తరలివెళ్లారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో వెళ్లారు. కార్యక్రమంలో నాయకులు సుధీర్‌కుమార్‌రావు, సురేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శాంతకుమార్, చంద్రశేఖర్, మురళీధర్‌రెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మరికల్‌లో..

మరికల్ మండలం నుంచి మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతయ్య, జిల్లా మాజీజెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ గౌనిసురేఖా రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రానికి తరలివెళ్లారు. వారివెంట కృష్ణారెడ్డి, బసంత్, రామస్వామి, శ్రీనివాసులు, చంద్రశేఖర్, రవికుమార్, గోవర్ధన్, కృష్ణయ్య, నారాయణ తదితరులు దీక్షా దివస్‌కు తరలివెళ్లారు.

పీయూ ఎదుట నిర్వహించిన దీక్షాదివస్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వీ కన్వీనర్ భరత్‌బాబు

వీరుల త్యాగం మరవొద్దు..

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 29 : రాష్ట్ర స్వప్నాన్ని దీక్షా దివస్ నిజం చేసిందని పాలమూరు యూనివర్సిటీ బీఆర్ఎస్వీ కన్వీనర్ గడ్డం భరత్‌బాబు అన్నారు. శుక్రవారం పీయూ ప్రధాన ముఖద్వారం ఎదుట నిర్వహించిన దీక్షా దివస్‌లో మాట్లాడారు. 2009 నవంబర్ 29వ తేదీన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ చచ్చుడోనని నినదిస్తూ ఆమరణ దీక్షకు శ్రీకారం చుట్టారన్నారు. అమరుల త్యాగనిరతిని మరవొద్దని తెలంగాణ ఉద్యమకారులు, ప్రొఫెసర్ నాగం కుమారస్వామి విద్యార్థులకు సూచించారు. దీక్షా దివస్‌కు ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ బీఆర్ఎస్‌వీ నాయకులు రామకృష్ణ, రాజగోపాల్, వికాస్, కవిత, దీక్ష, ప్రియాంక పాల్గొన్నారు.

దీక్షా దివస్‌లో మిడ్జిల్ మండల నాయకులు

నారాయణపేటలో తెలంగాణ తల్లి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లా ఇన్‌చార్జి కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

దీక్షా దివస్‌కు హాజరైన నవాబ్‌పేట బీఆర్ఎస్ నాయకులు

ధన్వాడ నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రభుత్వ దవాఖానలను బలోపేతం చేయాలి

నారాయణపేట టౌన్, నవంబర్ 29 : ప్రభుత్వ దవాఖానలను బలోపేతం చేసి ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడిని అరికట్టాలని పీవోడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి, పీవైఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈశ్వర్, ప్రతాప్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం పీవోడబ్ల్యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జనరల్, చిన్నపిల్లల దవాఖానలకు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 250 పడకల దవాఖానలో సరైన సౌకర్యాలు లేవన్నారు. ఖాళీగా ఉన్న నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్, ఇతర సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలన్నారు. కొన్ని రకాల మందులు లేకపోవడంతో రోగులు బయటకు వెళ్లి తెచ్చుకుంటున్నారని తెలిపారు. జిల్లాలో సబ్ సెంటర్లలో రెగ్యులర్ వైద్యుల నియామకం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, డివిజన్ నాయకులు నారాయణ, ప్రశాంత్, పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి సౌజన్య, సరళ, సునీత తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో ఇద్దరికి యావజ్జీవ కారాగార శిక్ష

మక్తల్, నవంబర్ 29 : హత్య కేసులో ఇద్దరికి యావజ్జీవ కారాగార శిక్షతోపాటు రూ.ఒక్కొక్కరికి 12వేల జరిమానాను విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ తీర్పు ఇచ్చారని నారాయణపేట ఎస్పీ యోగేశ్ గౌతమ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేసు వివరాలను వెల్లడించారు. సంగంబండ రిజర్వాయర్‌కు నీటిని తరలించే సమాంతర కెనాల్ వద్ద గుర్తు తెలియని మృతదేహం లభ్యం కాగా, పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారన్నారు. మక్తల్ మండలం చిట్యాలలో లింగమ్మ(43) మక్తల్‌కు చెందిన విష్ణు, పంచదేవపాడుకు చెందిన అంజమ్మలో కలిసి మక్తల్ సంతలో పాత పరిచయంతో కలుసుకున్నారన్నారు. లింగమ్మ ఒంటిపై బంగారు, వెండి వస్తువులు ఉండగా, ఎలాగైనా తీసుకోవాలనే ఉద్దేశ్యంతో 28 మార్చి 2021వ తేదీన సాయంత్రం కల్లు దుకాణానికి తీసుకెళ్లి కల్లు, మద్యం తీసుకొని మక్తల్ శివారులో సంగంబండ రిజర్వాయర్‌కు నీటిని తరలించే సమాంతర కాల్వ వద్దకు వెళ్లారు. మద్యం మత్తులో ఉన్న లింగమ్మ తలపై విష్ణు, అంజమ్మ బండరాయితో మోది ఒంటిపై ఉన్న చెవి కమ్మలు, పుస్తెల గుండ్లు, కాలకడియాలు, పట్టీలు తీసుకొని, మృతదేహాన్ని అక్కడే కాల్చివేశారన్నారు. అప్పటి సీఐలు శివకుమార్, శంకర్ విచారణ చేపట్టగా, ఆధారాలను సీఐ సీతయ్య కోర్టులో చార్జిషీట్ నమోదు చేశారన్నారు. ప్రస్తుత సీఐ చంద్రశేఖర్, ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి కోర్టు లైజనింగ్ అధికారి ఏఎస్ఐ కృష్ణయ్యగౌడ్, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు భీమ్‌రాజ్, కబీర్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారన్నారు. నేరం రుజువు కావడంతో జిల్లా న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ శుక్రవారం నేరస్తులు ఇద్దరికి యావజ్జీవ కారాగార శిక్షతోపాటు రూ.12వేల చొప్పున జరిమానా విధించారన్నారు.

పెండింగ్ డీఏలను చెల్లించాలి

మక్తల్, నవంబర్ 29 : ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్‌సీని వెంటనే చెల్లించాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపాలిటీలోని ప్రాథమిక పాఠశాలలో ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో ఎంఈవో, ఉపాధ్యాయులు

మూసాపేట, నవంబర్ 29 : మూసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవో రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన 9వ తరగతి విద్యార్థులు వెంకటరమణ, అంజలి, శిరీషలను మూసాపేట పాఠశాలలో ఎంఈవో, ఉపాధ్యాయులు అభినందించారు. డిసెంబర్ 7వ తేదీన నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ సుగుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రగ్బీ పోటీలకు..

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ధన్వాడ, నవంబర్ 29 : రాష్ట్రస్థాయి రగ్బీపోటీలకు గురుకుల విద్యార్థుల ఎంపికయ్యారు. ఈనెల 30 నుంచి డిసెంబర్ 2 వరకు మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి రగ్బీ జట్టుకు ఉమ్మడిజిల్లా జట్టుకు కొండాపూర్ గిరిజన గురుకుల విద్యార్థులు శివ, మోహన్‌లు అండర్-14 విభాగంలో ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ రాజరాం, కోచ్ రామోహ్మన్‌గౌడ్ శుక్రవారం తెలిపారు. ఎంపికపై పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

మక్తల్, నవంబర్ 29 : మక్తల్‌లోని మారుతీనగర్‌కు చెందిన నర్సింహులు(24) పని నిమిత్తం నర్వ మండలం సీపు భీంరెడ్డి నూతన గృహంలో పని చేస్తుండగా విద్యుత్ తీగలు తగిలి కిందపడిపోయాడు. గమనించిన ఇంటి యజమాని చికిత్స నిమిత్తం మక్తల్ ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లగా మార్గమధ్యంలోనే మృతిచెందాడు.

గుట్కా ప్యాకెట్లు పట్టివేత

నారాయణపేట, నవంబర్ 29 : పట్టణంలోని శ్రీకాంత్‌కు చెందిన కిరాణం దుకాణంలో శుక్రవారం పోలీసులు దాడులు నిర్వహించి ప్రభుత్వ నిషేధిత అంబర్ జర్దా, గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నారు. పట్టుబడిన గుట్కా ప్యాకెట్ల విలువ రూ.13,800 ఉంటుందని, శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

పాఠశాలలు, గురుకులాల తనిఖీ

ఎదిర హైస్కూల్‌లో అన్నం మెతుకులు పరిశీలిస్తున్న చారగొండ వెంకటేశ్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 29 : మహబూబ్‌నగర్ జిల్లాలోని పాఠశాలలు, గురుకుల విద్యాలయాలు, కళాశాలల్లో శుక్రవారం రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు వెంకటేశ్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యా సంస్థల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం, అల్పాహారం రుచి చూశారు. నాణ్యమైన భోజనం అందించాలన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని షాషాబ్‌గుట్ట ప్రభుత్వ పాఠశాల, ఎదిరలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాల, మహబూబ్‌నగర్ అర్బన్ మండలం కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయం, మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలు, తిరుమలహిల్స్‌లోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ డిగ్రీ కళాశాలలను సందర్శించారు. కార్యక్రమాల్లో సీఎంవో బైకని బాలుయాదవ్, జీహెచ్ఎం హేమచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సమక్షంలో మధ్యాహ్నభోజనం

మాగనూరు నవంబర్ 29 : మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో రోజు జిల్లా, మండలాధికారులు, మిడ్ డే మీల్స్ యాదయ్య, ఆర్ ఐ శ్రీశైలం ఇన్‌చార్జి ఎంఈవో సమక్షంలో విద్యార్థులకు మధ్యాహ్నభోజనం వండించే కార్యక్రమం కొనసాగుతోంది. ముందుగా మిడ్‌డే మీల్స్ ఇన్‌చార్జి భోజనం రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు వడ్డిస్తున్నారు. భోజనాన్ని డీఈవో గోవిందరాజులు మధ్యాహ్నం సందర్శించి వంటశాలగదిని, స్టాక్ చేసిన బియ్యాన్ని పరిశీలించి భోజనాన్ని రుచి చూశారు. ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.

మెనూ ప్రకారం అందించాలి..

దేవరకద్ర, నవంబర్ 29 : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, ఎంఈవో బలరాం సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదితోపాటు బియ్యం, సరుకులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అధికారులు భోజనం చేశారు.

నాణ్యమైన భోజనం అందించాలి

బాలానగర్ (రాజాపూర్), నవంబర్ 29 : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల విద్యాశాఖ అధికారి సుధాకర్ అన్నారు. శుక్రవారం రాజాపూర్ కస్తూర్బా విద్యాలయాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. భోజనంలో నిర్లక్ష్యం చేస్తే ప్రిన్సిపాల్ పావనికి సూచించారు.

శుభ్రంగా కడిగిన తర్వాతే వంటలు వండాలి...

మాగనూరు, నవంబర్ 29 : విద్యార్థులకు వండిపెట్టే పాత్రలను పరిశుభ్రంగా కడిగిన తర్వాతే భోజనం వండాలని ఇన్‌చార్జి ఎంఈవో అనిల్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు వండిపెట్టే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌వో రాధిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం చేస్తున్న డీఈవో గోవిందరాజులు